హౌసింగ్ బోర్డు భూములు అమ్మడం దుర్మార్గం

● ఎమ్మెల్యే కృష్ణారావు

హైదర్‌నగర్, జూలై 22(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలో ఉన్న హౌసింగ్ బోర్డు స్థలాలను ఇష్టారాజ్యంగా అమ్మడం కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గమైన చర్య అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం కేపీహెచ్‌బీ కార్పొరేటర్ కార్యాలయంలో కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, శిరీషాబాబూరావు, లక్ష్మారెడ్డితో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ప్రతీసారి హౌసింగ్ బోర్డులోని భూములను అమ్ముకుంటున్నారని ఆరోపించారు. 1400 ఎకరాల్లో ఏర్పాటైన హౌసింగ్ బోర్డులో 10శాతం భూమిని ప్రజల అవసరాలకు కేటాయించారని, ఆ భూములను ఇప్పుడు ప్రభుత్వం వేలం వేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇప్పటి వరకు సుమారు రూ.1000 కోట్ల విలువైన భూములను వేలం వేశారని, ఆ డబ్బును పథకాలకు మళ్లిస్తున్నారన్నారు. అనంతరం వేలం వేసేందుకు సిద్ధమైన విఘ్నేశ్వర ఆలయానికి ఆనుకుని ఉన్న స్థలాన్ని పరిశీలించి భక్తులకు సంఘీభావం ప్రకటించారు. హౌసింగ్ బోర్డు స్థలాలను ప్రజల అవసరాలకు వినియోగించాలని కోరుతూ మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసినట్లు ఆయన వివరించారు.



కార్పొరేటర్‌కు సమస్యలు చెబుతున్న పర్వత్‌నగర్ గుట్ట నివాసితులు

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

అల్లాపూర్, జూలై 22(ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పర్వత్‌నగర్‌లోని గుట్ట ప్రాంతంలో తాగునీటి సరఫరాలో సమస్యలు ఉన్నాయని స్థానిక మహిళలు కార్పొరేటర్ సబీహ బేగంను మంగళవారం కలిసి ఫిర్యాదు చేశారు. నీటి ఎద్దడితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని చెప్పగా కార్పొరేటర్ జలమండలి గాయత్రి నగర్ సెక్షన్ మేనేజర్ అన్విత్ కుమార్‌తో మాట్లాడారు. గుట్ట ప్రాంతంలో నీటి సరఫరాలో అవరోధాలు లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కల్యాణ్ నాయక్, సంజీవ, ఉమ్లా నాయక్, బాలస్వామి, గోపాల్‌నాయక్, అనంతయ్య, దేశాలు, కుమార్, రాధ, అంజమ్మ పాల్గొన్నారు.

25 నుంచి శ్రావణమాసం పూజలు

అల్లాపూర్, జూలై 22(ఆంధ్రజ్యోతి): మూసాపేట్ డివిజన్ మోతీనగర్‌లోని శృంగేరీ శారదా శంకరమఠంలో ఈ నెల 25 నుంచి శ్రావణ మాస పూజలు జరగనున్నాయని మఠం ప్రతినిధి సీఎస్‌ఆర్ మూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. శ్రావణమాసం సందర్భంగా నెల రోజుల పాటు ప్రతి శుక్రవారం సాయంత్రం 7 గంటలకు అమ్మవారికి విశేష అలంకరణ, చక్రాభిషేకం ఉంటుందన్నారు. ఈ క్రతువులో భాగంగా ఈ నెల 25వ తేదీన సరస్వతి అలంకారం, ఆగస్టు 1న పుష్పాలంకారణ, ఆగస్టు 8న ధనలక్ష్మి అలంకారం, ఆగస్టు 15న హంసవాహిని సరస్వతి అలంకారం, ఆగస్టు 22న గాజులతో అలంకారం ఉంటుందని ఆయన వెల్లడించారు. అదే విధంగా శ్రావణ మాసంలోని సోమవారాల్లో చంద్రమౌళీశ్వర స్వామి వారికి ప్రదోషకాల ఏకవార అభిషేకం సాయంత్రం 6 గంటలకు ఉంటుందన్నారు.

ఘర్షణలో గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

హైదర్‌నగర్, జూలై 22(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ నెల 15న అర్ధరాత్రి జరిగిన ఘర్షణలో తీవ్ర గాయాలపాలైన ఒడిశాకు చెందిన రత్నాకర్‌గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. కాగా సోమవారం రాత్రి అతను మృతిచెందినట్లు ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు మృతుని బంధువులకు సమాచారం అందించారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈ ఘర్షణకు కారణమైన యువకులపై కేసు నమోదు చేయగా రత్నాకర్ మృతిచెందడంతో హత్య కేసుగా మార్చి దర్యాప్తు చేస్తున్నారు.



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్లతో సమావేశమైన ఎమ్మెల్యే మాధవరం



ఉర్సు ఉత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే మాధవరం, కార్పొరేటర్ నర్సింహయాదవ్

ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

● కార్పొరేటర్లకు సూచించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, జూలై 22(ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, కార్పొరేటర్లు కాలనీల్లో పర్యటించి సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్లతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కార్పొరేటర్‌లు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, ప్రజల సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, డ్రైనేజీ, రోడ్లు, తాగునీటి సరఫరాలో సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సతీష్ అరోరా, కార్పొరేటర్‌లు జూపల్లి సత్యనారాయణరావు, పండాల సతీష్‌గౌడ్, ఆవుల రవీందర్‌రెడ్డి, పగడాల శిరీషాబాబూరావు, మందాడి సత్యనారాయణ, మహేశ్వరి, శ్రీహరి, మాజీ కార్పొరేటర్‌లు పాల్గొన్నారు.

ఉర్సు ఉత్సవాలకు హాజరు..

బోయినపల్లిలో ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం బోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు ఎమ్మెల్యేను ఆశీర్వదించారు.

తలుపులమ్మ ఆలయంలో పూజలు..

కూకట్‌పల్లి డివిజన్‌లోని తలుపులమ్మ అమ్మవారిని మంగళవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేను సత్కరించారు.



వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ తదితరులు

ఘనంగా ఫలహారం బండి ఊరేగింపు

హైదర్‌నగర్, జూలై 22(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఇందిరానగర్‌లో ఫలహార బండి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ హాజరై అమ్మవారికి పూజలు చేసి ఫలహారబండి ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

26న మంద కృష్ణమాదిగకు సన్మానం

హైదర్‌నగర్, జూలై 22(ఆంధ్రజ్యోతి): మాదిగల రిజర్వేషన్ కోసం పోరాటం చేసి విజయం సాధించిన మంద కృష్ణమాదిగను ఈ నెల 26న సన్మానించనున్నట్లు బీజేపీ నాయకుడు మాధవరం కాంతారావు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ అలయ్‌బలయ్ కార్యక్రమాన్ని ఓల్డ్ బోయినపల్లిలోని మల్లారెడ్డి గార్డెన్స్‌లో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్ హాజరవుతారన్నారు.



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, అధికారులు

చెరువు పనుల పరిశీలన

హైదర్‌నగర్, జూలై 22(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ అలీతలాబ్ చెరువు వద్ద అలుగు తూము నిర్మాణం సహా ఇతర పనులను ఇరిగేషన్ అధికారులు, వాటర్‌వర్క్స్ అధికారులతో కలిసి మంగళవారం కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రైనేజీ సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకెళ్తున్నామని, పలు కాలనీలలో ప్రజల నుంచి వచ్చిన వినతి మేరకు సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ లక్ష్మీనారాయణ, జీహెచ్‌ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, వాటర్‌వర్క్స్ సూపర్‌వైజర్ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు కార్పొరేటర్

కూకట్‌పల్లి, జూలై 22(ఆంధ్రజ్యోతి): ఫోన్ ట్యాపింగ్ కేసులో మంగళవారం తాను జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో హాజరైనట్లు మూసాపేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ఫోన్ ట్యాపింగ్ జరిగిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తన కుటుంబసభ్యులతో కూడా మాట్లాడుకోవద్దా అంటూ ఆయన సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించారు.

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త

ఇంటర్వ్యూ...



కూకట్‌పల్లి, జూలై 22(ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మూసాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మౌనిక సూచించారు. ఈ మేరకు ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె పలు విషయాలను వెల్లడించారు.

ప్రశ్న: వర్షాకాలంలో ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

వేసవి ముగిసి వర్షాకాలం రాగానే వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటాయి. దీంతో మలేరియా, డెంగీ, టైఫాయిడ్, డయేరియా వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే వేడి చేసి చల్లార్చిన నీటిని తాగాలి. వేడిగా ఉన్న ఆహారాన్నే తీసుకోవాలి. జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలి. దోమల నుంచి రక్షణకు దోమతెరలు వాడాలి.

ప్రశ్న: డయేరియా, డెంగీ నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

డయేరియా ప్రబలకుండా మూసాపేట్ పీహెచ్‌సీ పరిధిలో ఉన్న సుమారు 50వేల మందికి ఇంటింటికి వెళ్లి మందులు పంపిణీ చేస్తున్నాం. డెంగీ జ్వరం రాకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి. పీహెచ్‌సీ పరిధిలో ఎక్కడైనా డెంగీ పాజిటివ్ అని తెలిసిన వెంటనే వారి ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులతో పాటు వారి ఇంటికి ఇరువైపులా ఉన్న వారి రక్త నమూనాలు సేకరిస్తాం. రక్తపరీక్షల ఆధారంగా వారికి వైద్యమందిస్తాం.

ప్రశ్న: పీహెచ్‌సీలో వ్యాక్సిన్‌లు అందుబాటులో ఉన్నాయా?

పీహెచ్‌సీలో ఎలాంటి మందుల కొరత లేదు. పుట్టిన పిల్లల నుంచి మొదలుకుని పదేళ్ల చిన్నారులకు అవసరమైన అన్ని రకాల వ్యాక్సిన్‌లు అందుబాటులో ఉన్నాయి. అవసరమైన వారికి ఉచితంగానే ఇస్తున్నాం. కుక్కకాటు, పాము కాటుకు గురైన వారికి సైతం వ్యాక్సిన్‌లు అందుబాటులో ఉన్నాయి.

ప్రశ్న: ప్రతిరోజూ ఎంతమంది రోగులు వస్తున్నారు?

ప్రతి బుధ, శని వారాల్లో సుమారు 90కిపైగా అవుట్ పేషెంట్‌లు వస్తున్నారు. మిగతా రోజుల్లో 60కి పైగా ఓపీలు చూస్తున్నాం. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ఓపీ సేవలు అందిస్తున్నాం

ప్రశ్న: గర్భిణులకు ఎలాంటి వైద్య సేవలు అందిస్తున్నారు?

ఆరోగ్య కేంద్రానికి వచ్చే గర్భిణుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. వారికి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు వారంలో రెండు రోజులు వారికోసం కేటాయించాం. వారికి అవసరమైన వైద్యసేవలతో పాటు మందులు అందిస్తున్నాం. ప్రసూతి సమయంలో సమీపంలో ఉన్న బాలానగర్ లేదా ఎస్ఆర్‌నగర్ ఆరోగ్య కేంద్రాలకు పంపిస్తున్నాం.

ప్రజల సమస్యలు పరిష్కరిస్తాం: కార్పొరేటర్ రాగం

గచ్చిబౌలి, జూలై 22(ఆంధ్రజ్యోతి):శేరిలింగంపల్లి గోపీనగర్, నెహ్రూనగర్‌లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అన్నారు. మంగళవారం జీహెచ్‌ఎంసీ, వాటర్‌వర్క్స్ అధికారులతో కలిసి గోపీనగర్, ప్రశాంత్‌నగర్‌లో కాలనీల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా డ్రైనేజీ లీకేజీలు ఉన్నాయని, తాగునీరు కలుషితం అవుతుందని, మట్టిరోడ్లతో ఇబ్బందులు పడుతున్నామని, సీసీ రోడ్లు వేయాలని స్థానికులు వారి దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించామని శిథిలావస్థకు చేరుకున్న పైపులైన్ల స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేస్తామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. పైపులైన్ల పనులు పూర్తయిన తర్వాత మట్టిరోడ్లను సీసీరోడ్లుగా మారుస్తామన్నారు.



నెహ్రూనగర్‌లో సమస్యలు పరిశీలిస్తున్న కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్



అధికారులతో కలిసి నెహ్రూనగర్‌లో సమస్యలు పరిశీలిస్తున్న కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

ప్రజల సమస్యలు పరిష్కరిస్తాం

● కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్

గచ్చిబౌలి, జూలై 22(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి గోపీనగర్, నెహ్రూనగర్‌లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్ అన్నారు. మంగళవారం జీహెచ్‌ఎంసీ, వాటర్‌వర్క్స్ అధికారులతో కలిసి గోపీనగర్, ప్రశాంత్‌నగర్‌లో కాలనీల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా డ్రైనేజీ లీకేజీలు ఉన్నాయని, తాగునీరు కలుషితం అవుతుందని, మట్టిరోడ్లతో ఇబ్బందులు పడుతున్నామని, సీసీ రోడ్లు వేయాలని స్థానికులు వారి దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించామని శిథిలావస్థకు చేరుకున్న పైపులైన్ల స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేస్తామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. పైపులైన్ల పనులు పూర్తయిన తర్వాత మట్టి రోడ్లను సీసీ రోడ్లుగా మారుస్తామన్నారు.



చెరువు వద్ద అలుగు తూము నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, అధికారులు

చెరువు పనుల పరిశీలన

హైదర్‌నగర్, జూలై 22(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ ఆలీతలాబ్ చెరువు వద్ద అలుగు తూము నిర్మాణం సహా ఇతర పనులను ఇరిగేషన్ అధికారులు, వాటర్‌వర్క్స్ అధికారులతో కలిసి మంగళవారం కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రైనేజీ సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకెళ్తున్నామని, పలు కాలనీలలో ప్రజల నుంచి వచ్చిన వినతి మేరకు సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ లక్ష్మీనారాయణ, జీహెచ్‌ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, వాటర్‌వర్క్స్ సూపర్‌వైజర్ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

తెలుగు సారస్వత పరిషత్ తెలంగాణ శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక

హైదర్‌నగర్, జూలై 22(ఆంధ్రజ్యోతి): తెలుగు సారస్వత పరిషత్ తెలంగాణ శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జాతీయ తెలుగు సారస్వత పరిషత్ కార్యనిర్వాహక అధ్యక్షుడు డాక్టర్ రాంప్రసాద్ కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షుడిగా కలిదిండి విశ్వనాథరాజు, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కాసాని వీరేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా విద్యా వెంకట్, యోగేష్ ప్రభు, ప్రధాన కార్యదర్శిగా చంద్రహాస్, సంయుక్త కార్యదర్శిగా మంకర రాజు, కోశాధికారిగా సుధీర్, కార్యదర్శులుగా మధుసూదనరాజు, శైలజమిత్ర, ఇందుకూరి సూర్యప్రభ, నాగ పరిమళ, వేణి పరశురాం, కార్యనిర్వాహక కార్యదర్శులుగా వెంకటసాయి, ప్రధాన కార్యర్శులుగా మోహన్‌కుమార్, డాక్టర్ ఏవీఆర్ మూర్తి, కార్యవర్గ సభ్యులుగా ఆదినారాయణ, రాంప్రసాద్, కిరణ్ తదితరులు నియమితులయ్యారు.



లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జ్ నుంచి పీజేఆర్ స్టేడియం వరకు వెళ్లే రహదారి దుస్థితి



అధ్వానంగా ఉన్న పీజేఆర్ స్టేడియం నుంచి హుడాకాలనీ విద్యుత్ సబ్ స్టేషన్‌కు వెళ్లే రహదారి

అధ్వానంగా రహదారులు

- వర్షాలకు గుంతలమయంగా మారిన రోడ్లు
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

చందానగర్, జూలై 21(ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన వర్షాలకు శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలోని పలు రోడ్లు అధ్వాన్నంగా మారాయి. రోడ్లపై ఇసుక, కంకర, మట్టి పేరుకుపోగా మరికొన్ని రోడ్లు గుంతలమయంగా మారాయి. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని రోడ్లలో పాదచారులు నడవడానికి సైతం వీలులేకుండా ఉన్నాయి. అంతర్గత రహదారులే కాకుండా కాలనీలకు వెళ్లే రహదారులు, లింక్ రోడ్లపై కూడా ఇదే పరిస్థితి నెలకొంది. రోడ్లు ఇలా ఉండటంతో ప్రయాణం సాగించాలంటేనే చేయాలంటేనే భయంగా ఉందని వాహనదారులు వాపోతున్నారు. ముఖ్యంగా జాతీయ రహదారి దీప్తిశ్రీనగర్ నుంచి ఎంఏ నగర్ వరకు వెళ్లే రహదారి, మదీనగూడ విలేజ్‌లోని పలు రహదారులు, లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జ్ నుంచి పీజేఆర్ స్టేడియం వరకు వెళ్లే రోడ్డు గుంతలమయంగా మారాయి.

లింగంపల్లి పెట్రోల్ బంక్ వైన్ షాప్ వరకు, శేరిలింగంపల్లి డివిజన్ సురభి కాలనీ ప్రభుత్వ పాఠశాల ముందు రోడ్డు, పీజేఆర్ స్టేడియం నుంచి హుడాకాలనీ విద్యుత్ సబ్ స్టేషన్ వరకు ఉన్న రహదారులు అధ్వానంగా మారాయి. అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం

ఇటీవల కురిసిన వర్షాలకు పలు రోడ్లు గుంతలమయంగా మారాయి. అధ్వానంగా ఉన్న రోడ్లను పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. త్వరగా మరమ్మతులు చేసి సమస్యను పరిష్కరిస్తాం.

\- దుర్గాప్రసాద్, డీఈ, చందానగర్ సర్కిల్-21



దివ్యాంగులకు పరికరాలు పంపిణీ చేస్తున్న ప్రాజెక్టు అధికారి నాగమల్లేశ్వరి

దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ

గచ్చిబౌలి, జూలై 22(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో మంగళవారం దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రాజెక్టు అధికారి నాగమల్లేశ్వరి దివ్యాంగులకు చేతి కర్రలు, చైర్స్ ట్రై సైకిల్స్, ఇయరింగ్ మిషన్లు, హ్యాండ్‌స్టిక్స్ వంటి పరికరాలను అందజేశారు. పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్కిల్ సీఈవో శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

26న మంద కృష్ణమాదిగకు సన్మానం

హైదర్‌నగర్, జూలై 22(ఆంధ్రజ్యోతి): మాదిగల రిజర్వేషన్ కోసం పోరాటం చేసి విజయం సాధించిన మంద కృష్ణమాదిగను ఈ నెల 26న సన్మానించనున్నట్లు బీజేపీ నాయకుడు మాధవరం కాంతారావు తెలిపారు. ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ అలయ్‌బలయ్ కార్యక్రమాన్ని ఓల్డ్ బోయినపల్లిలోని మల్లారెడ్డి గార్డెన్స్‌లో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్ హాజరవుతారన్నారు.



వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

ఘనంగా ఫలహారం బండి ఊరేగింపు

హైదర్‌నగర్, జూలై 22(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఇందిరానగర్‌లో ఫలహార బండి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ హాజరై అమ్మవారికి పూజలు చేసి ఫలహారబండి ఊరేగింపులో పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి

చందానగర్, జూలై 22(ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చందానగర్ పీఆర్‌కే ఆస్పత్రి ముందు 45-50 సంవత్సరాల వయసున్న వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నట్లు ఈ నెల 20 పోలీసులకు సమాచారం అందింది. అక్కడకు చేరుకున్న పోలీసులు చికిత్స కోసం గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు.

ఇంకుడుగుంతల నిర్వహణ పట్టదా?



జోనల్, సర్కిల్ కార్యాలయం ప్రధాన గేటు పక్కనే ఉన్న ఇంకుడుగుంత

గచ్చిబౌలి, జూలై 22 (ఆంధ్రజ్యోతి): భూగర్భ జలాలు రోజురోజుకు అడుగంటిపోతున్న నేపథ్యంలో ఇంకుడు గుంతలు తవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తుండగా జోనల్, సర్కిల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఇంకుడుగుంతల నిర్వహణను అధికారులు గాలికొదిలేశారు. గతంలో అధికారులు సర్కిల్ పరిధిలో ముమ్మరంగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేశారు. కానీ వాటి నిర్వహణను పట్టించుకోకపోవడంతో ఎలాంటి ఫలితం లేకుండా పోతుంది. ప్రధాన గేటు పక్కన ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతను చూస్తే అధికారుల పనితీరుకు అద్దం పడుతుంది. దీన్ని డంపింగ్ యార్డుగా మార్చారు. ఇప్పటికైనా అధికారులు ఇంకుడు గుంతలను పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.

కొండపోచమ్మ జలాశయంలో మునిగి చందానగర్ యువకుడి మృతి

మర్కుక్/ములుగు, జూలై 22(ఆంధ్రజ్యోతి): స్నేహితుడి పుట్టిన రోజు నాడు సరదాగా గడిపేందుకు జలాశయానికి వెళ్లిన స్నేహితుల్లో ఒకరు నీట మునిగి మృతిచెందాడు. సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం కొండపోచమ్మ జలాశయం వద్ద మంగళవారం జరిగిన ఈ ఘటన వివరాలు.. నగరంలోని చందానగర్‌కు చెందిన వెంకటేశం(23), సాయిప్రసాద్(24), ప్రణయ్‌కుమార్ (25), మహేష్ (22), సాయికృష్ణ (23), నవీన్(22) తమ స్నేహితుడు ప్రణయ్‌కుమార్ పుట్టినరోజు కావడంతో సరదాగా గడిపేందుకు కొండపోచమ్మ జలాశయానికి కారులో వచ్చారు. జలాశయం పైకి వెళ్లడానికి పోలీసులు నిరాకరించడంతో కారును కిందనే పార్క్ చేసి నడుచుకుంటూ పైకి వెళ్లారు. ఈత కోసం నీటిలోకి దిగారు. ఇందులో సాయికృష్ణ ఎక్స్‌కవేటర్ గుంతలో పడిపోయాడు. లోతు ఎక్కువగా ఉండటంతో స్నేహితులు కాపాడలేకపోయారు. 100కు ఫోన్ చేయగా, గౌరారం రూరల్ సీఐ మహేందర్‌రెడ్డి, మర్కుక్ ఎస్సై దామోదర్, ములుగు ఎస్సై విజయ్‌కుమార్ పోలీస్ బృందం వచ్చి గాలింపు చర్యలు చేపట్టింది. ఎంతకూ సాయికృష్ణ ఆచూకీ దొరకకపోవడంతో గజ ఈతగాళ్లను రప్పించగా, సుమారు నాలుగు గంటల తర్వాత మృతదేహం లభ్యమైంది. స్నేహితుడు మృత్యువాత పడటంతో మిగతా వారంతా కన్నీరుమున్నీరుగా విలపించారు. పుట్టిన రోజు జరుపుకున్న ప్రణయ్‌కుమార్ రోదిస్తూ తన స్నేహితుడు సాయికృష్ణ మరణం కోలుకోలేని ఘటన అని, ఇక తన జీవితంలో పుట్టిన రోజు వేడుకలు జరుపుకోనంటూ రోదించాడు. గౌరారం రూరల్ సీఐ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కొండపోచమ్మ జలాశయం పైకి వెళ్లేందుకు ఎవరికీ అనుమతి లేదన్నారు.



అచ్యుతానందన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

కమ్యూనిస్టు యోధుడు అచ్యుతానందన్‌కు నివాళి

షాపూర్‌నగర్, జూలై 22(ఆంధ్రజ్యోతి): కమ్యూనిస్టు యోధుడు, ఉద్యమాల స్ఫూర్తి ప్రదాత కేరళ మాజీ ముఖ్యమంత్రి వీఎస్ అచ్యుతానందన్ అని సీపీఎం నాయకులు కొనియాడారు. అచ్యుతానందన్ మృతికి సంతాపంగా మంగళవారం షాపూర్‌నగర్ సీపీఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ, అచ్యుతానందన్ కేరళ ముఖ్యమంత్రిగా, సీపీఎం వ్యవస్థాపక సభ్యుడిగా, కేరళ రాష్ట్ర కార్యదర్శిగా, మూడుసార్లు ప్రతిపక్షనేతగా సేవలందించారన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు రావుల స్వాతి, పసుల అంజయ్య, దేవదానం, కరుణాకర్, పార్టీ నాయకులు మల్లారెడ్డి, నర్సింహులు,శ్రీను, భాష, తిమ్మప్ప, యాదవరెడ్డి, సాధులు, కనకయ్య, వీరేష్ పాల్గొన్నారు.



జాతీయపతాకాన్ని ఆవిష్కరిస్తున్న మధుబాబు, మహిపాల్‌రెడ్డి

'సామాజిక అంశాలపైనా అవగాహన అవసరం'

షాపూర్‌నగర్, జూలై 22(ఆంధ్రజ్యోతి): సూరారం డివిజన్, రాజీవ్‌గాంధీ నగర్‌లోని గీతాంజలి హైస్కూల్‌లో మంగళవారం జాతీయ పతాక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రపంచ మానవ హక్కుల సమితి జాతీయ డైరెక్టర్ మధుబాబు చికిలే మాట్లాడుతూ, మన తెలుగువాడు పింగళి వెంకయ్య సృష్టించిన పతాకాన్ని రాజ్యాంగసభ జూలై 22, 1947న ఆమోదిం చిందని, జెండాలోని కాషాయం త్యాగానికి, తెలుపు శాంతికి, ఆకుపచ్చ అభివృద్ధికి గుర్తు అని అన్నారు. విద్యార్థులు కేవలం పాఠాలే కాకుండా సామాజిక అంశాలపై కూడా అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మహిపాల్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక

షాపూర్‌నగర్, జూలై 22(ఆంధ్రజ్యోతి): స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్ఎఫ్ఐ) కుత్బుల్లాపూర్ మండల కమిటీ సమావేశం బుధవారం షాపూర్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా కొత్త మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కామ్రేడ్ శివ, కార్యదర్శిగా భగత్ ఎన్నికయ్యారు. వీరితో పాటు 19మంది సభ్యులతో కూడిన కొత్త మండల కమిటీని నియమించారు. నూతన కమిటీ ప్రధానంగా విద్యా సమస్యలపై పోరాటం చేయాలని, మండలంలో ఉన్న ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తీర్మానించారు.



గండిమైసమ్మ నుంచి బహదూర్‌పల్లికి వెళ్లే రోడ్డులో పేరుకుపోయిన ఇసుక



గాజులరామారంలో రోడ్డు పక్కన పేరుకుపోయిన ఇసుక

ఇసుక మేట.. ప్రమాదాల బాట

- వర్షాలకు రోడ్లపై పేరుకుపోయిన ఇసుక
- జారి పడిపోతున్న వాహనదారులు

గాజులరామారం/కుత్బుల్లాపూర్, జూలై 22 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షాలకు పై కాలనీల నుంచి వస్తున్న వరద నీటితో రోడ్డు పై ఇసుక మేటలు వేసి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. గాజులరామారం డివిజన్‌లోని చిత్తారమ్మ ఆలయ సమీపంలో, మహాదేవపురం నుంచి ఎల్లమ్మ బండకు వెళ్లే ప్రధాన రోడ్డుపై ఇసుక పేరుకపోయింది. అదే విధంగా గండిమైసమ్మ నుంచి బహదూర్‌పల్లికి వెళ్లే రోడ్డు, విశాల్‌మార్ట్ కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరనగర్ నుంచి కుత్బుల్లాపూర్‌కు వెళ్లే రోడ్డుపైనా ఇసుక మేటలు వేసింది. వేగంగా వస్తున్న వాహనదారులు ఈ ఇసుక వల్ల జారి పడిపోతున్నారని స్థానికులు చెప్తున్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో ద్విచక్ర వాహనదారులు ఇసుకను గమనించకపోవడంతో ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో రోడ్డుపై ఇసుకను తొలగించాల్సిన సిబ్బంది పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి రోడ్డుపై పేరుకుపోయిన ఇసుక తొలగింపునకు చర్యలు తీసుకొని ప్రమాదాలను నివారించాలని పలువురు కోరుతున్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇప్పిస్తానని భారీ మోసం

- బాధితుల ఫిర్యాదుతో నిందితుడిపై కేసు నమోదు

జీడిమెట్ల, జూలై 22 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని పలు ప్రాంతాల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇప్పిస్తానని మాయమాటలు చెప్పి వందలాది మంది నుంచి కోట్ల రూపాయలు దండుకుని పరారీలో ఉన్న ఓ బీఆర్ఎస్ నాయకుడిపై జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సుచిత్ర ప్రాంతంలో నివాసముంటున్న శ్రీధర్ ముదిరాజ్ బీఆర్ఎస్‌లో పని చేస్తున్నాడు. తాను స్థానిక ఎమ్మెల్యేకు ప్రధాన అనుచరుడినని అందరికీ చెప్పుకునే ఇతను గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చింతల్ ప్రాంతంలోని చెరుకుపల్లి కాలనీతో పాటు ఇతర కాలనీలకు చెందిన పలువురికి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ఇప్పిస్తానని నమ్మించాడు. ప్రతి ఒక్కరి నుంచి లక్షల రూపాయలు వసూలు చేశాడు. వారికి కొన్ని నకిలీ ఇళ్ల పట్టాలు ఇచ్చాడు. వాటిని తీసుకుని బహదూర్‌పల్లి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్దకు వెళ్లిన బాధితులు మోసపోయామని గ్రహించారు. శ్రీధర్‌ముదిరాజ్‌ను నిలదీయడంతో అప్పటి నుంచి మొహం చాటేసి తిరుగుతున్నాడు. దీంతో బాధితులు ఈనెల 7న జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, ఈ ఘరానా మోసాగాడిపై జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేసింది అతడి బంధువే కావడం విశేషం. కోట్ల రూపా యలు దండుకున్న ఈ ఘరానా మోసగాని వెనుక ఎంత మంది పెద్దమనుషులు ఉన్నారో పోలీసులు నిగ్గు తేల్చాలిన అవసరం ఉందని బాధితులు అంటున్నారు.

పోలీసులకు తలనొప్పిగా మార్కండేయనగర్!

- కార్డన్‌సెర్చ్ తర్వాత ఏటీఎంలో దోపిడీ
- వాహనాలను దగ్ధం చేసిన బీఆర్ఎస్ నాయకుడు



కాలిపోతున్న కారు

జీడిమెట్ల, జూలై 22 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని మార్కండేయనగర్ పోలీసులకు పెద్ద తలనొప్పిగా మారింది. బాలానగర్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ జరిపిన రెండ్రోజులకే ప్రధాన రహదారిపై ఉన్న హెచ్‌డీఎఫ్‌సీ ఏటీఎం సెంటర్‌ను తెల్లవారుజామున 3 గంటల సమయంలో గ్యాస్‌కట్టర్లతో ఏటీఎం సెంటర్లను కోసివేసి రూ. 34 లక్షలను దొంగలు దోచుకుపోయారు. చివరకు ఇది హర్యానాకు చెందిన అంతర్రాష్ట్ర దొంగల ముఠా పనిగా గుర్తించి, వారిని పోలీసులు పట్టుకొని రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనను మరిచిపోక ముందే తప్పతాగిన ఓ బీఆర్ఎస్ నాయకుడు, గతంలో స్థానిక కార్పొరేటర్ అనుచరుడైన అంజన్‌గౌడ్(45) మంగళవారం తెల్లవారుజామున 3:45 నిమిషాల సమయంలో తప్పతాగి, ఒంటిమీద బట్టలు ఊడిపోయినా కూడా చూసుకోకుండా గాజులరామారం రోడ్డులోని మార్కండేయనగర్ బస్తీలో వీరంగం సృష్టించాడు. మద్యం మత్తులో లేదా ముందుగా వేసుకున్న పథకం ప్రకారమో తనతో పాటు తెచ్చుకున్న పెట్రోల్‌ను రెండు కార్లు, నాలుగు ద్విచక్రవాహనాలు, ఒక ఆటోపై చల్లి నిప్పుపెట్టాడు. రాళ్లతో అద్దాలు పగలగొట్టాడు. అందరూ గాఢనిద్రలో ఉన్న సమయంలో ఈ ఘాతుకం జరగటంతో బాధితులు వెంటనే మంటలను అదుపు చేశారు. కాగా, ఈ తెల్లవారుజామున జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. వాహనాలను తగులబెట్టిన అంజన్‌గౌడ్‌ను సీఐ గడ్డం మల్లేష్ ఆధ్వర్యంలో పోలీసు అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు అంజన్‌గౌడ్‌పై రెండు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గాజులరామారం, రోడామిస్త్రీనగర్, మార్కండేయనగర్ ప్రాంతాల్లో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, రాత్రివేళ తిరిగే ఆకతాయిలపై కఠినచర్యలు తీసుకోవాలని మహిళలు కోరుతున్నారు.

నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వాడొద్దు

- నిజాంపేట మున్సిపల్ కమిషనర్

నిజాంపేట, జూలై 22 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్వహిస్తున్న 100 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం వార్డు 14లోని చిల్డ్రన్స్ పార్కులో మొక్కలను నాటారు. అధికారులు వార్డులోని ప్రతీ షాపు వద్దకు వెళ్లి ప్లాస్టిక్ నిషేధంపై వ్యాపారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ సాబేర్ అలీ మాట్లాడుతూ, నిషేధిత ప్లాస్టిక్ కవర్లను వాడకూడదని, షాపునకు వచ్చే వినియోగదారులకు చేతి సంచి తెచ్చుకోవాలని సూచించాలన్నారు. తడి, పొడి చెత్తను వేరు చేసి ఇంటికి వచ్చే చెత్త రిక్షాలోనే వేయాలన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.



ఫుడ్ ఫెస్టివల్‌లో పాల్గొన్న మహిళలు

'మహిళలు వ్యాపారాల్లో రాణించాలి'

దుండిగల్, జూలై 22 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం అందజేస్తున్న రుణాలను పొదుపు సంఘాలు అందిపుచ్చుకుని నలుగురికి ఉపాధి కల్పించాలని దుండిగల్ మున్సిపాలిటీ కమిషనర్ వెంకటేశ్వర నాయక్ అన్నారు. మున్సిపాలిటీ కార్యాలయంలో మెప్మా, మల్లారెడ్డి ఆస్పత్రి సంయుక్తాధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి స్వయం సహాయక సంఘాలు, మున్సిపల్ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. మహిళలు స్టాళ్లను ఏర్పాటు చేసి ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ సందర్భంగా మెప్మా సీఈఓ మంజుల మాట్లాడుతూ, మహిళలు ప్రభుత్వ సహకారంతో వ్యాపారాల్లో రాణిస్తూ ఉపాధి అవకాశాలు పొందడమే కాకుండా ఇతరులకు ఉపాధి కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ సాత్విక్, రిసోర్స్ పర్సన్స్ రాణి, మల్లేశ్వరి, అరుణ, నాగమణి, ఆదిలక్ష్మి, మౌలా, పాల్గొన్నారు.



5కె రన్ కరపత్రాలను విడుదల చేస్తున్న బీజేపీ నాయకులు

26న బీజేపీ ఆధ్వర్యంలో 5కే రన్

షాపూర్‌నగర్, జూలై 22 (ఆంధ్రజ్యోతి): కార్గిల్ విజయ దివస్ సందర్భంగా ఈనెల 26న షాపూర్‌నగర్ చౌరాస్తా నుంచి కట్టమైసమ్మ ఆలయం వరకు 5కే రన్ నిర్వహించనున్నట్టు బీజేపీ నాయకులు తెలిపారు. కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న వీరసైనికుల పోరాట స్ఫూర్తిని కీర్తిస్తూ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కేశవ్‌యాదవ్ ఆధ్వర్యంలో ఈ 5కే రన్ ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను మంగళవారం షాపూర్‌నగర్‌లోని బీజేపీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శులు గిరివర్ధన్‌రెడ్డి, విఘ్నేష్, నాయకులు నటరాజ్‌గౌడ్, రాజు, కట్టకుమార్, రేజేష్‌చారి, విజయేందర్‌రెడ్డి, మణికంఠ, పున్నారెడ్డి పాల్గొన్నారు.

మద్యానికి బానిసైన వ్యక్తి ఆత్మహత్య

గాజులరామారం, జూలై 22(ఆంధ్రజ్యోతి): మద్యానికి బానిసైన ఓ వ్యక్తి చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సూరారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గాజులరామారం డివిజన్, దేవేందర్‌నగర్‌లోని రావినారా యణరెడి నగర్ ఫేజ్-2లో ఎండీ అజీమొద్దీన్ (50)కు భార్య, ముగ్గురు పిల్లలతో కలిసి నివాసముంటున్నాడు. మద్యానికి బానిసైన ఈయన ఇంట్లో ఉండకుండా బయట తిరుగుతూ ఉండేవాడు. ఇదే క్రమంలో సోమవారం మద్యం తాగి ఇంటి నుంచి బయటకు వెళ్లిన అజీమొద్దీన్.. మెట్కాన్‌గూడలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సమీపంలోని చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి చిన్నకొడుక ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసున్నారు.